ప్రత్యేక పూజలు.. అన్నదానాలు



యూసుఫ్‌గూడలో గణనాథుడి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

సాయిబాబానగర్‌లో వినాయకుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే మాగంటి

జూబ్లీహిల్స్,సెప్టెంబర్15: వినాయక చవితి నవరాత్రోత్సవాల్లో భాగంగా ఆదివారం యూసుఫ్‌గూడ డివిజన్ శ్రీకృష్ణా నగర్ ఏ బ్లాక్‌లో కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతి మండపంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సంతోష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ఐలపాక నర్సింగ్‌దాస్, నాయకులు గీతా గౌడ్, అరుణ, నిర్మల, శ్రీసాయిలక్ష్మి, ప్రసన్న, రజినీ, బసవరాజు, వేణుగోపాల్, శరత్, బాబీ, నాగ, గణేశ్, నవీన్, శ్రీసాయి గణేశ్ అసోసియేషన్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

బోరబండ, ఎర్రగడ్డ లో...

ఎర్రగడ్డ: గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం బోరబండ, ఎర్రగడ్డ డివిజన్లలోని పలు మండపాల వద్ద ఆదివారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ బోరబండ డివిజన్ సాయిబాబానగర్‌లోని సాయిబాబా గణేశ్ ఉత్సవ కమిటీ వారి మండపంలో ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. బస్తీ అధ్యక్షుడు రమేశ్, ఛైర్మన్ ఏడీ మధు, వెంకటేశ్వర్ రావు, సుధాకర్, భరత్, రమేశ్, జేమ్స్, నవీన్‌నాయక్, ప్రేమ్‌నాయక్, లాలయ్య, ఓంకార్, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కృష్ణమోహన్, పార్టీ నేతలు విజయకుమార్, దేవమణి, బాబూరావు, యూసుఫ్‌లతో పాటు యూత్ కమిటీ వారు ఎమ్మెల్యేతో పాటు పూజలో పాల్గొన్నారు. అనంతరం నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న బస్తీ ప్రముఖులను ఎమ్మెల్యే మాగంటి శాలువాలతో సన్మానించారు.

ఘనంగా లంబోధరుడికి పూజలు

కార్పొరేటర్‌ను సన్మానిస్తున్న నిర్వాహకులు

జూబ్లీహిల్స్,సెప్టెంబర్15: వినాయక చవితి నవరాత్రోత్సవాల సందర్భంగా జూబ్లీహిల్స్ డివిజన్ వినాయక్‌నగర్, దీన్ దయాళ్ నగర్, గౌతమ్ నగర్‌లతో పాటు వివిధ బస్తీలలో ఏర్పాటు చేసిన గణనాథుడి పూజా కార్యక్రమాలకు కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులు కార్పొరేటర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో భక్తులు, బస్తీ వాసులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నారాయణగూడలో..

బోయబస్తీలో పూజలు చేస్తున్న రాజేందర్‌కుమార్

హిమాయత్‌నగర్,సెప్టెంబర్15:నారాయణగూడలోని బోయబస్తీలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపాన్ని ఆదివారం హిమాయత్‌నగర్ డివిజన్ బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు రాజేందర్ కుమార్ సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ ఉపాధ్యక్షుడు క్రిష్ణయాదవ్,సుదర్శన్,నేత రఘువేందర్ పాల్గొన్నారు.

లడ్డూ వేలం

బండ్లగూడ,సెప్టెంబర్ 15: నగర శివారులలో లడ్డూ వేలం పాటలు నిర్వహించారు. మరో రెండు రోజుల్లో గణేశ్ ఉత్సవాలు ముగియనున్న క్రమంలో ఈ వేలం పాటలు జోరందుకున్నాయి. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో లడ్డూల వేలంలో లక్షల రూపాయలు పలుకుతున్నాయి. లక్ష్మీరామ్ హారన్ అపార్ట్‌మెంట్‌లో లడ్డూ వేలంలో రూ. లక్షా 30వేల కు అపార్ట్‌మెంట్ వాసి గౌతమ్‌రెడ్డి దక్కించుకున్నారు.



వైభవంగా గణేశ్ నవరాత్రోత్సవాలు

ఆదర్శ కాలనీలో పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న కాలనీ వాసులు

మైలార్‌దేవ్‌పల్లి, సెప్టెంబర్: మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని ఆదర్శ కాలనీలో పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ప్రతి రోజు ఉదయాన్నే కాలనీలోని రోడ్లను శుభ్రం చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా పారిశుధ్య కార్మికులకు ఎంతో శ్రమిస్తారని వారి సేవలను గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గణేశ్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఆదర్శ కాలనీలో స్థానిక ప్రజలకు కాలనీలో పారిశుధ్య పనులు చేపడుతున్న కార్మికులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. పరిసరాలను పరిశుభ్రత, పారిశుధ్య పనులను చేపట్టడంతో పాటు బస్తీలను సుందరంగా తీర్చిదిద్దుతున్నారన్నారు. ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించేందుకు కార్మికులు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పనులు చేస్తుంటారన్నారు. విధులు నిర్వహించే సమయంలో తప్పకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

భారత జాతిని ఏకం చేసిన ఉత్సవాలు

వెంగళరావునగర్, సెప్టెంబర్ 15 : ఆనాటి బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారత జాతిని గణేశ్ ఉత్సవాలు ఏకం చేసి ఒక్కతాటి పై నడిపి స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని రగిలించిందని కన్సూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జాతీయ కార్యదర్శి డాక్టర్ పి.వి.రవిశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం మధురానగర్ జీ-14 బ్లాక్ లో ఏర్పాటు చేసిన గణనాథుడి మండపానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెల్లదొరలను ఎదిరించి బహిరంగంగా గణేశ్ ఉత్సవాలు జరుపుకోవాలని స్వాతంత్ర్య సమరయోధుడు బాల గంగాధర్ తిలక్ ఆనాడు పిలుపునిచ్చారని అన్నారు. ఉత్సవాలు వైభవోపేతం గా కొనసాగడానికి నాంది పలికిందన్నారు. పి.వి.రవిశేఖర్ రెడ్డిని నిర్వాహకుడు మల్లేశ్‌గౌడ్ సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



ప్రత్యేక పూజలు చేసిన కన్సూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జాతీయ కార్యదర్శి డాక్టర్ పి.వి.రవిశేఖర్ రెడ్డి

గణనాథుడి నవరాత్రి ఉత్సవాలు

నర్కూడలో వినాయకుడి పూజల్లో పాల్గొన్న నాయకులు

శంషాబాద్ రూరల్, సెప్టెంబర్ 15 : వినాయక నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శంషాబాద్ మండలంలోని నర్కూడ, కవ్వగూడ, సుల్తాన్‌పల్లి, కేబి దొడ్డి,మల్కారం, పాలమాకుల, ముచ్చింతల్, పెద్దతూప్ర, ఘాన్సిమియాగూడ, పెద్ద షాపూర్ ఉత్సవాలు కొనసాగుతున్నాయి. నర్కూడ గ్రామంలోని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. నాయకులు పాల్గొని వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో నాయకులు నీరటి రాజుముదిరాజ్, కుమార్ యాదవ్, సంజీవ, విష్ణులతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. దీంతో పాటు శంషాబాద్ మున్సిపాలిటీలో తొండుపల్లి, ఊటుపల్లి, కోత్వాల్‌గూడ, సా తంరాయి, గొల్లపల్లితో పాటు శంషాబాద్ లోని వివిధ బస్తీలలో ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.



తిరుమల గార్డెన్స్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్

గంధంగూడలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ వార్డు సభ్యులు అమీన్,మధు,విష్ణు,శ్రీను,కిశోర్

వినాయకుడికి భక్తిశ్రద్ధలతో పూజలు

గగన్‌పహాడ్‌లో పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

అత్తాపూర్‌లో గణనాథుడికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

మైలార్‌దేవ్‌పల్లి, సెప్టెంబర్ 15: వినాయక ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. మైలార్‌దేవ్‌పల్లి, అత్తాపూర్ డివిజన్ పరిధిలోని కాలనీలు, బస్తీలు, అపార్ట్‌మెంట్‌లలోని మండపాల్లో ప్రతిష్ఠించిన గణనాథులకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. లంబోధరుడి దర్శనానికి భక్తులు పెద్ద ఎత్తున మండపాలకు తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటున్నారు. మండపాల వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరిస్తున్నారు.

గణనాథుడి లడ్డూ రూ.2.20 లక్షలు

లడ్డూను కైవసం చేసుకున్న జయప్రకాశ్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

మైలార్‌దేవ్‌పల్లి, సెప్టెంబర్ 15: గణేశ్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని భక్తిశ్రద్ధలతో పూజలందుకున్న గణనాథులు నిమజ్జనానికి తరలివెళ్తున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు విఘ్నేశ్వరుడి చేతిలోని లడ్డూలకు వేలం పాట నిర్వహిస్తున్నారు. ఈ లడ్డూలను కైవసం చేసుకునేందుకు భక్తులు పోటీ పడుతున్నారు. కాటేదాన్ బంగారు మైసమ్మ దేవాలయంలో ప్రతిష్ఠించిన గణనాథుడి లడ్డూను వేలం పాటలో సంకూరి జయప్రకాశ్ రూ.2.20 లక్షలకు దక్కించుకున్నాడు. ఈ సందర్భంగా జయప్రకాశ్‌ను రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌తో పాటు నిర్వాహకులు ఘనంగా సన్మానించి గణనాథుడి లడ్డూను అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కు శుభాకాంక్షలు

శంషాబాద్ రూరల్, సెప్టెంబర్ 15 : రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌ను ఆదివారం శంషాబాద్ కాంగ్రెస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ నాయకుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌కు రాష్ట్ర అధ్యక్ష పదవి ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. కాంగ్రెస్ పార్టీలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. పీసీసీ అధ్యక్షుడిని కలిసిన వారిలో పార్టీ నాయకులు బొబ్బిలి కిష్టయ్య, శ్రీకాంత్‌రెడ్డి, పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు ప్రారంభం

మైలార్‌దేవ్‌పల్లి, సెప్టెంబర్: అత్తాపూర్ డివిజన్‌లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఆదివారం ప్రారంభమైంది. డివిజన్ అధ్యక్షుడు సాబాద విజయ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి డివిజన్ సభ్యత్వ నమోదు ఇన్‌చార్జి నందకిశోర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఇంటింటికీ తిరుగుతూ బీజేపీ సభ్యత్వాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లో 30 వేలకు పైచిలుకు సభ్యత్వ నమోదు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. ప్రతి కార్యకర్త కనీసం వంద మందితో సభ్యత్వం చేయించాలని, ప్రతి ఇంటి నుంచి ఒక బీజేపీ కార్యకర్తను తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి, రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ పొన్నమోని మల్లేశ్‌యాదవ్, జిల్లా సభ్యత్వ కోకన్వీనర్ మోంద్ర కొమురయ్య, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి సులిగె వెంకటేశ్, కాడెం సుధాకర్, కాకుళారం కృష్ణ, సాయి యాదవ్, సుధాకర్, శ్రీధర్, శ్రీకాంత్‌చారి, భరత్ పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదులో పాల్గొన్న నాయకులు

హేతువాద ఉద్యమాలను ఉధృతం చేయాలి

హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నేతలు

హిమాయత్‌నగర్,సెప్టెంబర్15: హేతువాద,మానవవాద ఉద్యమాలు ఉధృతం చేసినప్పుడే సమాజంలోని మూఢత్వం,అజ్ఞానం,ఛాందసభావాలు నశిస్తాయని పలువురు వక్తలు అన్నారు. ఆది వారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో నాస్తిక అధ్యయన తరగతులలో భాగంగా తెలుగు సాహిత్యంలో హేతువాదం, స్త్రీలపై అఘాయిత్యాలు-మూలాలు, పరిష్కార మార్గాలు అనే అంశాలపై అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సిటీ కాలేజీ తెలుగు శాఖ అధ్యక్షుడు డాక్టర్ కోయి కోటేశ్వరరావు,చైతన్య మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు జ్యోతి, నాస్తిక సమాజం అధ్యక్షుడు ఉమామహేశ్, నేత చింతకింది జనార్దన్ మాట్లాడుతూ గత సాహిత్యమంత భావవాద కోణంలో కవులు వివరించడానికి కారణం బ్రాహ్మణ సమాజం ప్రధాన పాత్ర పోషించిందన్నారు. ఆనాడు తెలుగు కవులు వేమన, పోతులూరి వీర బ్రహ్మం, జాషువా వంటి అనేక మంది కవులు ప్రశ్నించడం మొదలు పెట్టి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారని తెలిపారు. ఆదిమ సమాజంలో స్త్రీ పాత్ర గొప్పదైనప్పటికీ భూస్వామ్య సమాజంలో స్త్రీలను బానిసగా చూడటం జరిగిందన్నారు. మహిళలపై జరుగుతున్న వేధింపులు,అఘాయిత్యాలను నిలువరించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం తత్వశాస్త్ర చరిత్ర, గతితార్కిక భౌతికవాదం అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ సమావేశంలో నాస్తిక సమాజం నాయకులు విజయరాములు, పోలప్ప,చంద్రమోహన్, స్వరాజ్యలక్ష్మి, రవికుమార్, సుధాకర్ పాల్గొన్నారు.

బీరప్ప, కురుమల చరిత్ర పుస్తకావిష్కరణ

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కురుమ సంఘాల నాయకులు

ఖైరతాబాద్, సెప్టెంబర్ 15 : రచయిత బి.నాగశేషు రచించిన బీరప్ప, కురుమల చరిత్ర పుస్తకాలను ఆదివారం కురుమ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కురుమ సంఘం వ్యవస్థాపకుడు ముత్త సంపత్ కురుమ, కార్యనిర్వాహక అధ్యక్షుడు, రమేశ్, కరీంనగర్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ తుల ఉమతో కలిసి ఆవిష్కరించారు. సంపత్ కురుమ మాట్లాడుతూ సంచార వర్గానికి చెందిన కురుమలను ఎస్టీ జాబితాలో చేర్చాలన్నారు. సబ్సిడీ గొర్రెల పథకంలో అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి రూ.2లక్షలను బ్యాంకు ఖాతాలో జమచేయాలన్నారు. ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యకు మంత్రి పదవీ ఇవ్వాలన్నారు. కురుమ కార్పొరేషన్ చైర్మన్ కమిటీ వెంటనే ఏర్పాటు చేయాలని, గొర్రె, మేకల కాపరులకు ప్రమాద బీమా పథకం, 40 ఏండ్లు నిండిన వారికి నెలకు రూ. 5వేల పింఛను ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్యామ్ కురుమ, రవికుమార ఎగ్గేమహేందర్, బెల్లం మాధవి, పృథ్వీరాజ్, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

నూతన పాలక మండలి ఏకగ్రీవం

ప్రమాణ స్వీకారం చేస్తున్న ట్రస్టు బోర్డు సభ్యులు

ఎర్రగడ్డ, సెప్టెంబర్ 15: బోరబండ బస్ టెర్మినల్ సమీపంలోని దేవాదాయ శాఖకు చెందిన వినాయకరావునగర్ శ్రీ హనుమాన్ దేవస్థానానికి దేవాదాయ శాఖ నూతన పాలక మండలిని ఏర్పాటు చేసింది. పాలక మండలికి పోటీ లేకపోవటంతో మొత్తం ఆరుగురిని ఏకగ్రీవంగా ట్రస్టు బోర్డు మెంబర్లుగా నియమించారు. ఆనంద్‌కుమార్, సుధీర్, శకుంతల, సన్వెల్లి శ్రీనివాస్, కోటగల్ల సతీశ్‌కుమార్, మాలతీలు ట్రస్టు బోర్డు మెంబర్లుగా, ఎక్స్ అఫిషియో సభ్యుడిగా ఆలయ ప్రధాన అర్చకుడు హేమకేశవాచారి నియమితులైనట్లు దేవాదాయ శాఖ అధికారి మధుబాబు తెలిపారు. ఈ నూతన పాలక మండలికి చెందిన ట్రస్టు బోర్డు మెంబర్లు ఏడాది పాటు కొనసాగుతారన్నారు. అనంతరం దేవస్థానం ప్రాంగణంలోని షిర్డీ సాయి బాబా ఆలయంలో మధుబాబు సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు.

హీమోఫీలియాకు ఆధునిక వైద్య చికిత్సలు

ఖైరతాబాద్, సెప్టెంబర్ 15 : హీమోఫీలియా బాధితులు ఇతరుల్లా సాధారణమైన జీవితం గడపవచ్చని నిమ్స్ హెమటాలజీ విభాగాధిపతి డాక్టర్ రాధిక అన్నారు. ఆదివారం లక్డీకాపూల్‌లోని హోటల్ అబోడ్‌లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో లిటిల్ స్టార్ చిల్డ్రన్స్ హాస్పిటల్ హెమటాలజీ డాక్టర్ శ్రావ్య, ఫిజియోథెరపి వైద్య నిపుణురాలు డాక్టర్ పమేలా నారాయణ్‌తో కలిసి ఆమె మాట్లాడారు. వైద్య రంగంలో వచ్చిన ఆధునిక మార్పులతో అత్యంత మెరుగైన చికిత్సలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఫ్యాక్టర్ ఇంజక్షన్‌తో సత్ఫలితాలు వచ్చాయన్నారు. ఈ సదస్సులో హైదరాబాద్ హీమోఫీలియా సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర్ రావు, సుభాశ్ చంద్ర, ఉపాధ్యక్షులు అబ్దుల్ రజాక్, సహాయ కార్యదర్శి వంశీకృష్ణ, దీపిక, సుజాత పాల్గొన్నారు.

సదస్సులో మట్లాడుతున్న డాక్టర్ రాధిక

విమోచన పోరాటాన్ని పాఠ్యాంశాల్లో చేర్చాలి

కంటోన్మెంట్: తెలంగాణ విమోచనకు స్వాతంత్ర్య సమరయోధులు ప్రాణాలను లెక్కచేయకుండా పోరాడారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. విమోచన పోరాటాన్నిపాఠ్యాంశాల్లో చేర్చాలని ప్రభుత్వానికి సూచించారు. సెప్టెంబర్ 17న నిర్వహించనున్న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఫొటో ప్రదర్శనను బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్‌తో కలిసి ప్రారంభించారు.

నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలి

జూబ్లీహిల్స్,సెప్టెంబర్15: వినాయక నిమజ్జనోత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని వెస్ట్ జోన్ డీసీపీ విజయ్‌కుమార్ సూచించారు. మధురానగర్ పీఎస్ పరిధిలోని రహ్మత్‌నగర్ డివిజన్‌లో కార్పొరేటర్ సీఎన్ రెడ్డితో కలిసి వినాయక మండపాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ నగర్ ఏసీపీ వెంకటరమణ, బోరబండ డీఐ భూపాల్ గౌడ్, ఎస్సై జమాల్ తదితరులు పాల్గొన్నారు.

వినాయక మండపాలను సందర్శించిన వెస్ట్ జోన్ డీసీపీ విజయ్‌కుమార్, కార్పొరేటర్ సీఎన్ రెడ్డి

PUBLIC NOTICE

General public It is hereby inform that our Client **Sri. MEKALA NARESH** S/o Radha Krishna, Aged: 34 Yrs, Occ: Business, R/o H.No, 1-19-70/5A, Thyagaraya Nagar, Hi-Tension Line, AS Rao Nagar, Secunderabad, Hyderabad, TS. 500062. (Hereinafter referred to as "VENDEE"), Having entered Into an **AGREEMENT OF SALE** to purchase all that the piece and parcel of **OPEN PLOT NO: 150, SECTOR-II, OF GRAND VILLE, IN SY NO. 188/ఱ-2, 188/ఱ-3 & 189, AD: 240 SQ YARDS OR 200.7 SQ.MTRS, SITUATED AT THONDIPALLY VILLAGE & GRAM PANCHYAT, SHAMSHABAD (M), R.R DISTRICT, TS.** And Bounded by **NORTH:** 60' Wide Road, **SOUTH:** Plot No: 149, **EAST:** Plot No: 175, **WEST:** 40' Wide Road, from its lawful owner **Sri MOHD OSMAN** S/o Mr.MOHD AZMATHULLAH, Aged: 76 Years, Occ: Service, R/o H.No. 12-2-422/18, Priya Colony, Gudimalkapur, Mehdipatnam, Hyderabad, TS. 500028. (Hereinafter referred to as "VENDOR"), and paid a substantial earnest amount towards part of sale consideration to him.

If any person or persons, banks, financial institutions, Govt. Department public or private authorities, Etc, Whomsoever having any objections/claims/rights over the property for the said transaction may approach to our office along-with all relevant original documents, etc. within (15) Fifteen days from the date of this publication. Thereafter, no claim or anybody will be entered and our client will proceed for registration to complete the sale transaction.

Sd/- **M.Y LAW FIRM & ASSOCIATES**
M/S M.YADAIAH GOUD
ADVOCATE
Office at : 11-242, Opp to MRO Office, Shamshabad Municipal, R.R Dist, T.S-501218. Cell: **9182541234.**